WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:2
సంచిక:18
శనివారం,
21.09.2024

## సీఎం రేవంత్‌కు ఊరట

- ఓటుకు నోటు కేసులో హైకోర్టు కీలక నిర్ణయం
- వేరే కోర్టుకు బదిలీ చేసేందుకు నిరాకరణ
- కేసులో జోక్యం చేసుకోవద్దని సీఎంకు ఆదేశాలు
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పిటిషన్ కొట్టివేత



**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసును తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు

.. 2 లో




## ఒక్కో ఉద్యోగికి రూ.1.90 లక్షల బోనస్

- సింగరేణి కార్మికులకు ప్రభుత్వ దసరా కానుక
- లాభాల్లో 33 శాతం బోనస్‌గా చెల్లింపు
- మొత్తం రూ.796 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటన
- ఒప్పంద ఉద్యోగులకూ ఒక్కొక్కరికి రూ.5వేలు
- సింగరేణి రాష్ట్రానికే తలమానికం
- కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



### తొలిసారి ఒప్పంద కార్మికులకు బోనస్

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికులకు కూడా లాభాల బోనస్‌ను చెల్లించాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. కంపెనీలో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్‌ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్‌ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది అని సింగరేణి సంస్థ ప్రకటించింది.

**వారధి, స్టేట్ బ్యూరో:**

సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ప్రకటించింది. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్‌ను ప్రకటించగా, అందులో ఒక్కో సింగరేణి కార్మికుడికి సగటున రూ.1.90 లక్షల బోనస్ అందనుంది. గతేడాది కంటే రూ.20 వేలు అదనంగా సింగరేణి కార్మికులకు బోనస్‌గా అందింది. అలాగే సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒప్పంద కార్మికులు ఒక్కొక్కరికీ రూ.5 వేలు బోనస్ ఇవ్వనుంది. 2023 ,24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు కాగా, ఆ లాభాల్లో 33 శాతాన్ని ప్రభుత్వం బోనస్‌గా ప్రకటించింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 'సింగరేణి రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. 202324 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాం. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837.సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. సింగరేణి

.. 2 లో



## కాంగ్రెస్‌కు దేశభక్తి లేదు

- ఇది గాంధీ కాలం నాటి కాంగ్రెస్ కాదు
- ఆ పార్టీని నడిపిస్తున్నది నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్
- ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు

.. 2 లో



## తిరుపతి లడ్డూపై సీబీఐ విచారణ జరిపించాలి

- లడ్డూలో పంది కొవ్వు వినియోగించడం నీచం
- హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర
- ఏపీ సీఎంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ
- కల్తీ నెయ్యి వాడిన వాళ్లను దేవుడు క్షమించడు
- మాజీ ఎంపీ వి.హనుమంతరావు

**వారధి, స్టేట్ బ్యూరో:**

తిరుమల లడ్డూ కల్తీ అంశం హిందువుల మనోభావాలను కలిచి వేస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. తిరుమలలో

.. 2 లో

## చెరువుల ఎఫ్‌టీఎల్‌ను ఎలా నిర్ధారిస్తారు..

- చట్టబద్ధమైన నిబంధనలున్నాయా..?
- లేదా ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా చేస్తారా
- మాకు వివరణ ఇవ్వండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**వారధి, స్టేట్ బ్యూరో:**

చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని ఏ నిబంధన కింద నిర్ధారిస్తారో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించడానికి చట్టబద్ధమైన నిబంధనలున్నాయా? లేదంటే ప్రభుత్వ ఉత్వర్వులు ఆధారంగా చేస్తారా? అంటూ హైకోర్టు ప్రశ్నించింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి 160 ఎకరాలు ఉందని ఏ ప్రాతిపదికన నిర్ధారించారో చెప్పాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట గ్రామ సర్వే నెం




47లో అమర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఉన్న తన ప్లాట్‌లోని నిర్మాణాల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ ఊర్మిళాదేవి అనే మహిళ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ

.. 2 లో



## కేసీఆర్ కల ఫలించింది

- కాళేశ్వరం కింద పండే ప్రతి గింజపై కేసీఆర్ పేరు
- కాంగ్రెస్ నాయకులవి డైవర్షన్ పాలిటిక్స్
- వారి అబద్ధాలకు మల్లన్నసాగర్ సజీవ సాక్ష్యం
- మల్లన్నసాగర్ వద్ద హరీష్‌రావు పూజలు

**వారధి న్యూస్, సిద్దిపేట:**

కాంగ్రెస్ పార్టీ నాయకులవి డైవర్షన్ పాలిటిక్స్ అయితే బీఆర్ఎస్ వి వాటర్ డైవర్షన్ పాలిటిక్స్ అని కాంగ్రెస్ నాయకుల తీరుపై మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. మల్లన్న సాగర్ లోకి మొట్ట మొదటి సారిగా 20 టీఎంసీల గోదావరి జలాలను ఎత్తి పోయడాన్ని పురస్కరించుకొని శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు మల్లన్న సాగర్ ప్రాజెక్టులో పసుపు కుంకుమ వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ కల ఫలించిందని,

.. 2 లో



## దేవుళ్ల పవిత్రతను కాపాడాలి

.. 2 లో

- తిరుపతి లడ్డులో కల్తీ బాధాకరం
- ఈ సమస్య ప్రతి భక్తుడిని బాధిస్తుంది
- అధికారులు క్షుణ్ణంగా విచారణ చేయాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## నాలుగేళ్లుగా రేప్ చేస్తున్నాడు..

- 2020లో లేడీ డ్యాన్సర్‌పై అత్యాచారం
- అప్పటికి యువతి వయస్సు 16 ఏళ్లే
- గత నాలుగేళ్లుగా పలుసార్లు లైంగిక దాడి
- పోలీసుల రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు
- 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం



**వారధి, స్టేట్ బ్యూరో:**

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపుల కేసు కొత్త మలుపు తిరిగింది. రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రిమాండ్‌లో జానీ మాస్టర్ తన నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. దురుద్దేశంతోనే జానీ మాస్టర్ ఆ యువతిని తన దగ్గర అసిస్టెంట్‌గా చేర్చుకున్నారని తెలిసింది. 2020లో ముంబయిలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్టు జానీ మాస్టర్

.. 2 లో

## తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గించాలి

- ఉచితాలు వద్దనే స్థాయి ప్రజల్లో రావాలి
- దేశం అటువైపుగా పయనించాలి వెళ్ళాలి..
- ప్రజలు వారి కాళ్ళ మీద వారు బ్రతికే దిశగా ఎదగాలి
- బ్యాంకులు పేదలకు రుణాలకు షరతులు పెట్టొద్దు
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు

.. 2 లో





## హైదరాబాద్‌లో భారీ వర్షం

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- రోడ్లపై పారిన వరద నీరు
- లోతట్టు ప్రాంతాలు జలమయం

.. 2 లో

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## ఆరోగ్య మిత్ర సమస్యల పరిష్కారానికి సమ్మె విరమణ

వారధి న్యూస్, సూర్యాపేట:పెండింగ్ లో ఉన్న ఆరోగ్య మిత్ర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత పది రోజులుగా నిర్వహించిన సమ్మెను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో శుక్రవారం విరమించారు. ఈ సందర్భంగా, ఆరోగ్య శ్రీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దరావత్ చత్రు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. డేటా ఆపరేటర్ల వేతనాన్ని రూ. 15,600 నుండి రూ. 19,500కు పెంచడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. నీటి నుండి యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవలలో పాల్గొంటున్నట్లు కూడా చెప్పారు.ఈ కార్యక్రమంలో సురేష్, గురు ప్రసాద్, కిషోర్, వెంకట లక్ష్మీ, చంద్రకళ, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే మహిళ పుస్తెలతాడు అపహరణ

వారధి న్యూస్, వికారాబాద్:వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ లో ఈరోజు చోటు చేసుకున్న దోపిడి ఘటనలో, ఒక మహిళ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు దొంగలు అపహరించారు. స్థానిక సమాచారం ప్రకారం, నాందర్ పూర్ గ్రామానికి చెందిన చిట్లపల్లి లక్ష్మి (లక్ష్మమ్మ) మధ్యాహ్నం దుకాణం నుండి ఇంటికి వెళ్తుండగా, గుర్తుతెలియని ముగ్గురు దుండగులు బైక్‌పై వచ్చి ఆమెను చాకుతో బెదిరించారు. దుండగులు ఆమె మెడలోని పుస్తెలతాడును లాక్కొనగానే, వారి బ్యాగ్ కింద పడిపోయింది. అయితే, ఆ బ్యాగ్‌లో ఎలాంటి ఆధారాలు లభించలేదు. దుండగులు మాట్లాడిన భాష ఆధారంగా, వారు అంతరాష్ట్ర దొంగలుగా స్థానికులు అనుమానిస్తున్నారు.విషయం తెలుసుకున్న కోడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి మరియు ఎస్ఐ రవూఫ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సిల్వర్ బహుమతి సాధించిన మేడి అనూష

★వారధి న్యూస్, వికారాబాద్:★తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్‌లో సిల్వర్ బహుమతి అందుకున్న ఆత్మకూరు మండలానికి చెందిన మేడి అనూష, శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన చాంపియన్‌షిప్‌లో రెండవ స్థానంలో ఎంపికైంది. మేడి నాగయ్య కుమార్తె అనూష, హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె విజయం సాధించిందని సమాచారం. అనూష ఎంపికను పలువురు అభినందించారు.



## ఎరువుల దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లా

**వారధి న్యూస్, చెర్యాల:**చేర్యాల పట్టణంలోని శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా, శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ యజమాని, బీఆర్ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు విత్తనాలు మరియు ఎరువులు కొరత లేకుండా షాపుల యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు.
అయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంటి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, పుల్ల రవి, బుట్టి శ్రీను, ఎలుగల సంపత్ మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## బిజెపి నాయకుల దిష్టిబొమ్మ దహనం

**వారధి నెస్, మందమర్రి టౌన్ :**కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే రాహుల్ గాంధీ నీ చంపేస్తామని మీ నాన్న రాజీవ్ గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ కి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రధాన మంత్రి మోడీ,హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, తన్వీవిందర్ సింగ్ ల దిష్టిబొమ్మలను దగ్నం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరువట్ల శ్రీనివాస్,ఎండి జమీల్, ఆకారం రమేష్,ఎండి ఆఫీస్,మంకు రమేష్,మంద తిరుమల్, బూడిద శంకర్, వడ్లూరి సునీల్,కుమార్ సట్ల సంతోష్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సోత్కో ఉదయ్,రాచర్ల గణేష్,వడ్లకొండ రంజిత్, రాజేష్,మెండ భాస్కర్, మాయ లింగయ్య,మొగిలి రమేష్,జీవన్,బాకం రవి, వీరు,మహేష్,తిరుపతి, కనకయ్య,శ్రీనివాస్,రాజు, మల్లేష్,సంజీవ్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు దేశభక్తి లేదు

**వారధి న్యూస్, వార్ధా:**

కాంగ్రెస్ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడుపుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇప్పుడు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ, గతంలో మహాత్మాగాంధీతో సంబంధమున్న పార్టీ కాదన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో విద్వేషం అనే దెయ్యం ప్రవేశించింది. అందుకే కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే ఆత్మ తుది శ్వాస విడిచింది. కాంగ్రెస్ నేతలు (రాహుల్ గాంధీని ఉద్దేశించి) విదేశీ పర్యటన సందర్భంగా దేశ వ్యతిరేక అజెండాపై మాట్లాడుతుంటారు. ఇప్పటి కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా ద్వేషిస్తోంది. స్వాతంత్ర్య పోరాటంలో లోకమాన్య తిలక్ నేతృత్వంలో గణపతి వేడుకలు దేశ ఐక్యతా ఉత్సవాలుగా మారాయి. గణపతి వేడుకల్లో అన్నివర్గాల ప్రజలు పాల్గొనేవారు. అందుకే కాంగ్రెస్ పార్టీ గణపతి పూజ పట్ల వ్యతిరేక భావంతో ఉంది. నేను గణేశ్ పూజ కార్యక్రమానికి వెళ్లా, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయం నిద్ర లేచింది. గణేశ్ పూజను కూడా వ్యతిరేకించటం మొదలుపెట్టింది. బుజ్జగింపు రాజకీయాల కోసం ఏమైనా చేస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గణపతి బప్పాను కూడా కటకటాల వెనక్కి పంపింది. గణపతికి జరిగిన ఈ అవమానాన్ని చూసి దేశం మొత్తం ఉలిక్కిపడింది. కానీ ఈ విషయంపై పార్టీ మిత్రపక్షాలు మాత్రం మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉంది. కాంగ్రెస్ చేసిన ఈ పాపాలకు మనం ఏకమై సమాధానం చెప్పాలని మోదీ అన్నారు.




## సీఎం రేవంత్‌కు ఊరట

**మొదటిపేజీ తరువాయి**

కీలక వ్యాఖ్యలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని తెలిపారు. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని సీఎం రేవంత్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్టు ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

**రేవంత్‌కు కీలక సూచనలు**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పిన విషయం విదితమే. ఆ సందర్భాన్ని ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

## దేవుళ్ల పవిత్రతను కాపాడాలి

**వారధి న్యూస్, న్యూఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఆరోపణలు చేయడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ ఇష్యూపై ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. "తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. లార్డ్ బాలాజీ భారతదేశంలో, ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది



భక్తులకు గౌరవనీయమైన దేవుడు. ఈ సమస్య ప్రతి భక్తుడిని బాధపెడుతుంది. ఈ వ్యవహారంపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలోని అధికారులు మన మతపరమైన ప్రదేశాల పవిత్రతను కాపాడాలి." అని తన ట్వీట్‌లో రాసుకొచ్చాడు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

**వారధి న్యూస్, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో రాత్రి వర్షం కురిసింది. భారీగా కురిసిన వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్‌లో తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వాన నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు.

**పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు**

సికింద్రాబాద్‌లోని బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బేగంపేట్, చిలకలగూడ,మారేడుపల్లి ప్రాంతాలలో భారీ వర్షం కురుస్తుంది. ఒక్కసారిగా చల్లబడి ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. రహదారులపై మోకాళ్లలోతు వర్షపు నిలవడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.

**పలు ప్రాంతాల్లో వర్షం**

బోరబండ, మధురానగర్, యూసఫ్ గూడా, అమీర్ పేట్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్ నగర్ పరిసరాల ప్రాంతాల్లో వర్షం పడింది. మియాపూర్, ఉప్పల్‌లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రామంతాపూర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, మేడిపల్లితోపాటు కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జీడిమెట్ల, షాపూర్ నగర్ సూరారం, సుచిత్రలో ప్రాంతాల్లో వర్షం పడింది.

## తిరుపతి లడ్డూపై సీబీఐ విచారణ జరిపించాలి

**మొదటిపేజీ తరువాయి**

అన్యమత ప్రచారం జరుగుతున్నా, గతంలో పట్టించుకోలేదని పేర్కొన్నారు. లడ్డూలో జంతువుల కొవ్వును వినియోగించడం నీచమని మండిపడ్డారు. హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర జరిగినట్లే భావిస్తున్నాని ఆయన వివరించారు. ఈ మేరకు కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేస్తూ ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు.'లడ్డూ తయారీ నెయ్యి కల్తీ చేసి క్షమించరాని నేరం చేశారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. సీబీఐతో విచారణ జరిపిస్తే వాస్తవాలు నిగ్గు తేలుతాయి. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏపీ సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల నేతలు లడ్డూ కల్తీ అంశంపై స్పందించారు. తిరుమల ప్రసాదంలో నాణ్యతపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. సీబీఐ లాంటి సంస్థలతో సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. కోట్లాది మంది భక్తులు మనోభావాలకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. కల్తీకి ఎవరు కారణమైన తీవ్ర చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**వాళ్లను దేవుడు కూడా క్షమించడు: వీహెచ్**

మరోవైపు తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమతంరావు డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇంత దారుణానికి వడి గడుతుందని తాను ఊహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి వాడిన వాళ్లను దేవుడు కూడా క్షమించడని శాపనార్థాలు పెట్టారు. వెంటనే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలు జోక్యం చేసుకొని సీబీఐ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, దేవుడికి అన్యాయం జరిగినందున ఏ పార్టీ అయినా విచారణ జరగాల్సిందేనని సూచించారు.

## తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గించాలి

**వారధి, స్టేట్ బ్యూరో:**

దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య ఆరోగ్యశ్రీ కార్డుల సంఖ్య తగ్గాలని ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని, ఆ దిశగా ఎదగాలని ఆకాంక్షించారు. శుక్రవారం నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ఈటల అందించారు. ఈ సందర్భంగా సభలో ఎంపీ ఈటల మాట్లాడుతూ 77 ఏళ్ల తర్వాత కూడా ఈ దేశంలో పేదరికం, ఆకలి ఉందనే ప్రధాని నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ లాంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని, తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని తెలిపారు. భారత్ యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని, ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు.

**పేదలకు బ్యాంకులు షరతులు పెట్టొద్దు**

తన తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడమని చెప్పుకొచ్చారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అన్నారు. పెద్దలు బ్యాంకు రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ, మన మహిళా సంఘాలు మాత్రం 98 శాతం రీపేమెంట్ చేస్తున్నాయని వెల్లడించారు. నైపుణ్యం, సృజనాత్మకత ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రాచీన వృత్తులు కాపాడుకోవాలని, దీనికోసం తాను మంత్రిగా ఉన్నప్పుడు నిత్యం ఆరాటపడ్డారని చెప్పుకొచ్చారు. వృత్తి పనులు చేసే వారు సమాజం మేలు చేసేవారన్నారు. చేతి వృత్తుల వారు జీవితాలను త్యాగం చేసి మానవ కల్యాణానికి తోడ్పడే వాళ్ళని, వారికి ఏం ఇచ్చినా తక్కువేనని అన్నారు. చేతి వృత్తుల వారి పట్ల మన మైండ్ సెట్ మారాలని, వారి పట్ల చిన్న చూపు తగదన్నారు. ఆపదలో ఉన్నవారికి, అవసరం ఉన్నవాడికి సహాయం చేసేవారే నిజమైన మనిషి అని చెప్పారు.

## కేసీఆర్ కల ఫలించింది

**మొదటిపేజీ తరువాయి**

కాళేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి గింజ మీద కేసీఆర్ పేరు ఉంటుందని, ప్రతి రైతు గుండెల్లో కేసీఆర్ పేరు ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హైదారాబాద్‌కు తాగునీరు.. మూసీ నదికి నీళ్లు తీసుకుని పోతా అంటుండు.. దానికి కూడా మాజీ సీఎం కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్న సాగరే దిక్కు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, అబద్ధాలు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు 21 టీఎంసీల గోదావరి జలాలతో సముద్రాన్ని తలపిస్తున్న మల్లన్న సాగరే సజీవ సాక్ష్యం అన్నారు. కాంగ్రెస్ అబద్ధాలకు గల గల పారుతున్న గోదావరి జలాలే సమాధానం చెబుతాయన్నారు.
ఇకనైనా కాంగ్రెస్ నాయకులు మూర్ఖపు మాటలు మానుకొని మల్లన్న సాగర్ లో పసుపు కుంకుమ వేసి కొబ్బరి కాయ కొడితే పాపాలు తొలిగిపోతాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుక పోతే అన్నపూర్ణలో కి 3 టీఎంసీలు, రంగనాయక సాగర్ లోకి 3 టీఎంసీలు, మల్లన్న సాగర్ లో 21 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్ లో 10 టీఎంసీల జలాలు ఎక్కడి నుంచి వచ్చాయని సూటిగా ప్రశ్నించారు. మల్లన్న సాగర్ గోదావరి జలాలతో నింపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పసుపు కుంకుమ వేసి దండం పెట్టుకోవడానికి వస్తే అడ్డుకోవాలని ప్రయత్నించడం బాధాకరం అన్నారు. గోదావరి జలాలతో మెదక్, యాదాద్రి, సిద్దిపేట జిల్లా పంట పొలాలు పండడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదు అన్నారు. మల్లన్న సాగర్ పూర్తయిందని, కాలువల పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం కాలువలు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువులు, రిజర్వాయర్లలో చేపపిల్లలను వెంటనే వదలాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఒక్కో ఉద్యోగికి రూ.1.90 లక్షల బోనస్

**మొదటిపేజీ తరువాయి**

ఒప్పంద ఉద్యోగులకు ఒకొక్కరికి రూ.5 వేల బోనస్ ఇవ్వనున్నాం. సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ ఇస్తున్నాం' అని తెలిపారు.

**గత 14 ఏళ్లుగా బోనస్‌లు..**

1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999 2000 సంవత్సరంలో తొలిసారిగా అప్పట్లో వచ్చిన రూ.300 కోట్ల లాభాల్లో 10 శాతాన్ని రూ.30 కోట్లను లాభాల వాటా బోనస్‌గా ప్రకటించారు. అప్పట్లో కంపెనీలో ఉన్న 1.8 లక్ష మంది కార్మికులకు ఒక్కొక్కరికీ సగటున రూ.2,782లుగా లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ చేయలేదు. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. ఈ విధంగా 2021 22 నాటికి అది 30 శాతానికి చేరుకోగా సగటున ఒక్కో కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్‌గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు రూ.2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది అని యాజమాన్యం పేర్కొంటుంది. అయితే సగటున మాత్రం రూ.1,90,000 కార్మికులు అందుకోనున్నారు.

## చెరువుల ఎఫ్‌టీఎల్‌ను ఎలా నిర్ధారిస్తారు..

**మొదటిపేజీ తరువాయి**

చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది పి.రాయరెడ్డి వాదనలు వినిపిస్తూ నీటిపారుదల శాఖలోని చెరువుల మ్యాప్ ప్రకారం దుర్గం చెరువు విస్తీర్ణం 65 ఎకరాలు ఉందని, అయితే 160 ఎకరాలుగా అధికారులు నిర్ధారించారన్నారు. ఏ ప్రాతిపదికన చెరువు విస్తీర్ణం పెరిగిందో చెప్పలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చెరువుకు 50 మీటర్లు ఎఫ్టీఎల్‌గా ఉంటుందని, అయితే అక్కడ ప్రైవేటు భూమి ఉన్నట్లయితే భూసేకరణ చట్టం కింద సేకరించాల్సి ఉందన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఎలాంటి చట్టం అమలులో లేని పక్షంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రామాణికమవుతుందని వ్యాఖ్యానించింది.
ఎఫ్‌టీఎల్‌లో లేదని తాము చెప్పిన వెంటనే 2వేలకు పైగా పిటిషన్లు దాఖలవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదంది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు అనుసరించే పద్ధతులు, నిబంధనలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆదేశించింది. ఒకవేళ లేని పక్షంలో మార్గదర్శకాలు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను 23కు వాయిదా వేసింది.మోటారు వాహన చట్టం నిబంధనలను అమలు చేయకపోవడంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 1988 మోటారు వాహనాల చట్టంలోని పలు నిబంధనలకు 2019లో కేంద్రం సవరణ తీసుకురాగా వాటిని రాష్ట్రంలో అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన రమన్ జీత్ సింగ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

## నాలుగేళ్లుగా రేప్ చేస్తున్నాడు..

**మొదటిపేజీ తరువాయి**

ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. తొలిసారి లైంగిక దాడి జరిగినప్పుడు ఆ యువతి వయస్సు 16 సంవత్సరాలే అని పోలీసులు తేల్చారు. గత నాలుగేళ్లుగా బాధితురాలిపై అనేకమార్లు లైంగిక దాడికి పాల్పడినట్టు జానీ మాస్టర్ అంగీకరించినట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

**నేను తప్పు చేయలేదంటున్న జానీ మాస్టర్**

జానీ మాస్టర్‌ను కోర్టులో హాజరుపరిచిన సమయంలో తాను ఏ తప్పూ చేయలేదని.. ఎవరిపైనా లైంగిక దాడికి పాల్పడలేదని.. కావాలనే ఎవరో తనపై ఇలాంటి కుట్ర పన్నారని అన్నారు. అంతే కాకుండా న్యాయ పోరాటం చేసి నిజాయితీగా బయటకు వస్తానని కూడా తెలియజేశారు.

## రిటైర్డ్ ఉద్యోగస్తుల ఆర్థిక ప్రయోజనాలు
# ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

- **ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్**



**వారధి న్యూస్ మహబూబ్ నగర్:** దాదాపు మూడు దశాబ్దాల కాలం ఉద్యోగ నిర్వహణ చేసిన రిటైర్డ్ ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాట్యుటీ కాముటేషన్ ఆర్జిత సెలవుల బిల్లులు గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కుబేర లో పెండింగ్ పెడితే ఎలా అని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు?.విధి నిర్వహణ కాలం లో ఉద్యోగి చేసిన బ్యాంక్ అప్పులకు ఈ ఎం ఐ లు కట్టాల్సి ఉంటుందని అదే విధంగా ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం చేసినఅప్పులు చెల్లించాల్సి ఉంటుందని ఈ సమస్యలు ప్రభుత్వానికి తెల్వదా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టో లో మాత్రం ఆర్థిక చెల్లింపులు ట్రేసరీ ద్వారా చేస్తామని ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలుబుట్ట దాఖలు చేయడం సమంజసం కాదని వెంటనే రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు చేయాలని ఒక ప్రకటనలో ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.




## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వారధి న్యూస్, పెబ్బేరు:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) పెబ్బేరు మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర వ్యాప్త 12 డిమాండ్ లతో కూడిన ఒక వినతిపత్రం, మున్సిపల్ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాని అందించారు. సంధర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లడుతూ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తి లో ఈ ఎస్ ఐ దవాఖానా వెంటనే ప్రారంభించాలని, 60 సంవత్సరాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసుకోవాలని, వాహనాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి రాములు, సిఐటియు జిల్లా నాయకులు ఉషన్న, రాములు, మున్సిపల్ యూనియన్ నాయకులు బాలు, రాజు, గంగన్న, బక్కన్న, కృష్ణ, నాగరాజు, భాగ్యమ్మ, తిరుపతమ్మ, నరసమ్మ, లక్ష్మి పాల్గొన్నారు

## కనీస వసతులు కల్పించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

- **బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల పిల్లలు చదివే గురుకుల పాఠశాలలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష ఉన్నదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు.శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పిల్లలకు కనీస వసతులు కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.విషాహారం, విష జ్వరాలతో,పాము కాట్లతో విద్యార్థులు బలవుతుంటే కనీసం ప్రభుత్వానికి సోయి లేదన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని మండిపడ్డారు.పేరుకు మాత్రం ప్రజా పాలన. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఊకదంపుడు ప్రసంగాలతో ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు.తక్షణ మే గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



## అడ్వెంచర్ క్యాంపులో పాల్గొన్న
# విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

**వారధి న్యూస్, మహబూబ్నగర్**పా లమూరు యూనివర్సిటీ పరిధిలో జరిగిన వివిధ సాహస కార్యక్రమాలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నార్కడ (హిమాచల్ ప్రదేశ్) జాతీయ అడ్వెంచర్ క్యాంపులో 10 రోజుల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు. శిక్షణలో రాక్ క్లైంబింగ్, రివర్ క్రాసింగ్, రిపీలింగ్, ట్రెక్కింగ్, క్యాంపింగ్ వంటి సాహస కార్యక్రమాలు, అలాగే నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. ప్రవీణ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ, "ఈ శిక్షణ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి మరియు విద్యా అవకాశాలలో ప్రాధాన్యత కల్పిస్తుంది. సాహస కార్యక్రమాల ద్వారా కొండచర ప్రాంతాల్లో సంభవించే ప్రకృతి వైపరీత్యాలనుంచి ప్రజలను రక్షించే నైపుణ్యాలు కూడా అభివృద్ధి చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్గా డాక్టర్ రవీందర్ రెడ్డి మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ సుహాసిని పాల్గొన్నారు.

## అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి
# ఎస్ఎల్ బి సి ప్రాజెక్ట్ టన్నెల్ సందర్శన విచ్చేసిన డిప్యూటీ సిఎం భట్టి

- **వివిధ శాఖలమంత్రులు**
- **అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు శంకుస్థాపన చేయండి**
- **అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ఉపముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేల బృందం మరియు నీటిపారుదల శాఖ అధికారులు తో కలిసి నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల మరియు అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు టన్నెల్ ను సందర్శన ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పై సమీక్ష సమావేశం లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నరు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి లకు అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు నిధుల విడుదలకై విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయాలని ఉపముఖ్యమంత్రి మరియు మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

**అచ్చంపేట నియోజకవర్గం లో**

అచ్చంపేట మండలంలోని నిర్మించ తలపెట్టిన జలాశయంలో భూములు, ఇల్లు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ప్యాకేజ్ కింద నష్టపరిహారం చెల్లించాలని మంత్రులను కోరారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ముంపు గ్రామాలైన మర్లపాడు కేశవ తండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్టులో ఉన్నాయని బాల్యా తండా జోగే తండా మనవారిపల్లి తండాలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో లేవని వాటిని చేర్చాలని కోరారు భారీ వరదల కారణంగా ఢిల్లీ రిజర్వాయర్ ఉధృతంగా ప్రవహించడంతో అచ్చంపేట సగం మండలం గ్రామాలు సిద్ధాపూర్ నుండి బక్క లింగాయపల్లి వరకు ఎక్కువగా ప్రజలు దేవరకొండ వైపు వెళ్లి వ్యాపారాలు విద్యార్థుల చదువులు కొనసాగిస్తుంటారని వారి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నందువల్ల మనవారిపల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని ఆయన కోరారు.డిస్ట్రిబ్యూటరి 1 డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా అక్కారం ,ఘనపురం, మన్నె వారి పల్లి గ్రామాలతో పాటు 15 తండాలకు సాగునీరు అందించాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టులు రోడ్లు పెద్ద ఎత్తున నష్టం జరిగింది వాటికి త్వరగా నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు.



## పిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను
# సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**వారధి న్యూస్, పెబ్బేరు:** తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నేతలు దాదాపు 50 మంది శుక్రవారము హైదరాబాద్ గాంధీ భవన్ లో ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశ నాయకునిగా అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణరాష్ట్ర పిసిసి అధ్యక్షుడుగా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన దగ్గర హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కష్టపడి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రంజిత్ కుమార్, వెంకటేష్, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ సత్యనారాయణ, సురేందర్ గౌడ్,రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల ప్రోత్సాహకాలలో
# దివ్యాంగులకు వాటా కల్పించాలి

- **ఎన్ పి ఆర్ డి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి.**
- **జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహకాలలో దివ్యాంగులకు వాటా కల్పించకపోవడం దారుణమని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పది నెలలు గడుస్తున్న హామీల అమలుపై దృష్టి సారించకపోవడం దారుణమని మండిపడ్డారు. దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని పురుష వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని 2016 వికలాంగుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు దివ్యాంగులను పెంచన్ దారులుగా మాత్రమే గుర్తించడం జరుగుతుందని వాటిని కూడా అందరికీ పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 45 లక్షల మంది వికలాంగులు ఉండగా కేవలం 5 లక్షల మందికి మాత్రమే పెన్షన్ మంజూరు చేస్తున్నారని అన్నారు రాబోయే నెలలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ సమావేశంలో నాయకులు సాయిబాబు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ బి నరేష్ బాబు**




**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి నరేష్ బాబు ప్రజలను కోరారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకునేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించడం తోపాటు దోమలను చంపే మందులను పిచికారి చేయడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళితో పాటు కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. బిఈడి అర్హత గల ఎస్జిటిల కు ప్రమోషన్ ఇవ్వాలని, సిపిఎస్ ను రద్దు పరచి పాత పెన్షన్ను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఎ లను విడుదల చేయాలని, పిఆర్సి గడువు ముగిసినందు వల్ల వెంటనే పి ఆర్ సి ని అమలు చేయాలని, డి.ఎస్.సి ద్వారా ఉపాధ్యాయులను నియమించే వరకు ఖాళీగా ఉన్న స్థానాలలో విద్యా వాలంటీర్లను తీసుకోవాలని, కస్తూరిబా విద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు టైం స్కేల్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్ నాయకులు శివ, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, శివ ప్రసాద్, తిరుపతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ నివారణపై జాగృతం చేసేందుకే కళా ప్రదర్శనలు

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్ లక్ష్మి**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** ఎయిడ్స్ పట్ల ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాల ద్వారా అక్టోబర్ 31 వరకు అన్ని గ్రామాలలో ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్ లక్ష్మి తెలిపారు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయంలో కళాజాత బృందాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి మరియు నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉప కేంద్రాలలో హెచ్ఐవి స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్ డిపిఎం రేనయ్య సిపిఎం రమేష్ తో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు



## ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

- **మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు**

**వారధి న్యూస్,పెబ్బేరు:** తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే మరియు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమాని శుక్రవారం పెబ్బేరు పురపాలక సంఘం లోని 7 వ వార్డు లో మున్సిపల్ కమిషనర్ అదిశేషు పర్యవేక్షణల చేశారు. సంధర్బంగా అయన ఇంటికీకి తిరిగి దోమలు పెరగకుండాగా పరిసరాలను పరిశుబ్రంగా ఉంచుకొని, అనారోగ్య సమస్యలపైన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్త ను ఇంటి వద్దనే వేరు చేసి, మున్సిపాలిటీ వాహనాలకు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో మేనేజర్ గణేష్ బాబు, ఎన్విరానెమెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, వార్డు ఆఫీసర్ సునీత, వెంకటమ్మా, రాజు, గంగన్న, నరసింహా, ప్రమీల, ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.



వారధి
తెలుగు దిన పత్రిక

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేయరాదు



- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ IPS

**వారధి న్యూస్, మహబూబ్‌నగర్:** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాలలో (సోషల్ మీడియా) ఒక వర్గాన్ని, మతాన్ని కించపరుస్తూ లేదా రెచ్చగొట్టేలా పోస్టులు చేయడం పట్ల జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS హెచ్చరికలు జారీ చేశారు. అలా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.ఒక ప్రకటనలో, ఎస్పీ గౌతమ్ చెప్పారు, "సామాజిక మాధ్యమాలలో రాజకీయ, కుల, మత మరియు ప్రాంతీయ అంశాలపై విద్వేషపూరిత పోస్ట్‌లు చేసిన వారికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యాఖ్యలు పెట్టిన వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటాం." అంతేకాకుండా, ఫేసుబుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇలాంటి కంటెంట్ షేర్ చేసిన వారిని అలాగే ఆ గ్రూపు అడ్మిన్‌ను కూడా బాధ్యులుగా పరిగణిస్తామని తెలిపారు.సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా వేరే విధంగా వాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గౌతమ్ తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై 24/7 నిఘా ఉంచినట్లు, ఇలాంటి చర్యలను పట్టుకుని వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.అంతేకాకుండా, సోషల్ మీడియా వేదికల్లో ఎవరైనా అనుచిత పోస్టులు చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ గౌతమ్ సూచించారు.

## మహిళా బాక్సర్‌కు సత్కారం



- జాతీయ స్థాయి లో బంగారు పతకం సాధించిన సయ్యద్ అయేషా

**వారధి న్యూస్, హైదరాబాద్ :** ఇటీవల జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్ లో బంగారు పతాకాన్ని సాధించిన సయ్యద్ అయేషాను సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అభినందించారు. సయ్యద్ అయేషా, ఆమె కోచ్ మనోజ్ రెడ్డిలు శుక్రవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయంలో పద్మారావు గౌడ్ ను కలుసుకున్నారు. ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.




## ప్రతినిధులు, మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు

- సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** మహిళలు స్వయంకృషితో ముందుకు సాగాలని సిపిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ సూచించారు శుక్రవారంఅచ్చంపేట పట్టణంలోని CBM ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో పదర గ్రామానికి చెందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహిళలు స్వయం ఉపాధి కల్పించుట కొరకు మహిళలు అన్ని రంగాలలో స్వయం కృషితో ఎదగాలని మహిళలు ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.




## కిషోర్ బాలికలు, బాలింతలు ఆహారం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**వారధి న్యూస్, పెబ్బేర్:** పెబ్బేర్ మున్సిపాలిటీలో ప్రాజెక్టు జాతీయ పోషణ మాసం బాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కార్యక్రమాని నిర్వహించారు. సంధర్భంగా డి డబ్యూ ఓ లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ కిషోర్ బాలికలు, గర్భవతులు, బాలింతలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సమతుల్య ఆహారం లో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు పాలు, పండ్లు, ప్రకృతి సిద్ధంగా పండించే కాయగూరలు. దుంపలు, నువ్వులు, బెల్లం మొదలగు ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉండగలుగుతామని వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, సూపర్వైజర్లు ఆసియా, షాహిన్, లక్ష్మీనారాయణమ్మ, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







# పుష్ప సినిమా తరహా లో గంజాయి స్మగ్లింగ్

- భార్యా భర్త లుగా నటిస్తూ స్మగ్లింగ్
- పక్క సమాచారంతో ఎస్ఓటి, పోలీసులు కలిసి గంజాయి ముఠాను పట్టుకున్నారు
- మేడ్చల్ డిసిపి కోమటిరెడ్డి

**వారధి న్యూస్, హైదరాబాద్:** పుష్ప సినిమా తరహాలో కారు లో సరఫరా చేస్తున్న గంజాయి స్వాధీనం చేసుకొని, సురేందర్ కుమార్ సింగ్, లక్ష్మి ఇద్దరినీ అరెస్టు చేసిన పోలీస్ లు . విశ్వశనీయ సమాచారం తో గంజాయి ముఠా ఔటర్ రింగ్ రోడ్ మీదుగా కారు లో గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ముఠా ను పట్టుకున్న రాజేంద్ర నగర్ ఎస్ ఓ టీ , దుండిగల్ పోలీసులు. ఒరిస్సా నుండి డిల్లీకి వయా హైదారాబాద్ మీదుగా,హోండా సిటీ కార్ లో తరలిస్తున్న 83 కేజీల గంజాయి స్వాధీనం పోలీస్ లు. ఎవరికి అనుమానం రాకుండా డిక్కీలో ప్రత్యేక బాక్సు ఏర్పాటు చేసి తరలిస్తున్న 83 కేజీల డ్రై గంజాయి పాటు హోండా సిటీ కారు , యాపిల్ ఫోన్ ను వారి నుండి సాధనం చేసుకున్నాము అని వెల్లడించారు .వీటి విలువ సుమారు 32 లక్షల వరకు ఉండవచ్చని అంచనా పోలీస్లు. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నా ఇద్దరు అరెస్ట్ గా మరో ముగ్గురు పరారీ పోయారని తెలిపారు .



## ఓటరు జాబితా కోసం రాజకీయ పార్టీలు సహకరించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ ఎం. నగేష్ సూచన

**వారధి న్యూస్, వనపర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల సజావుగా నిర్వహణకు సహకరించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సంబంధిత ఓటరు జాబితా ప్రచురణపై సమావేశం జరిగింది.అదనపు కలెక్టర్ వివరించారు, గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాలు ప్రచురించబడి, ప్రజలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు వాటిని పరిశీలించి ఫిర్యాదులు ఉంటే, అవి లిఖిత పూర్వకంగా సబ్మిట్ చేయాలని కోరారు. ఫిర్యాదులు సెప్టెంబర్ 26 లోపు పరిష్కరించబడతాయని, సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా ప్రకటించబడుతుందని వెల్లడించారు.ఇప్పటి వరకు నిర్వహించిన ఇంటింటి సర్వేలో 820 మంది మరణించిన ఓటర్ల పేర్లు సేకరించామని, 5 పోలింగ్ స్టేషన్ల స్థల మార్పిడి, 20 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు డబుల్ ఓట్లు మరియు చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించాల్సి ఉన్నాయని ఫిర్యాదు చేయగా, అదనపు కలెక్టర్ ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా సమర్పించాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో ఆర్డీఓ ఎస్. పద్మావతి, డిపిఓ సురేష్, తహసిల్దార్ కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు వేనాచారి, సయ్యద్ జమీల్, జబ్బార్, కుమారస్వామి పాల్గొన్నారు.



## పాలమూరు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణను వేగవంతం చేయండి



- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

**వారధి న్యూస్, వనపర్తి:** పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు, రిజర్వాయర్ పనుల కోసం అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు అయ్యాయో సమీక్షించారు.సమావేశంలో బండ రావిపాకుల, కానాయపల్లి పునరావాస కేంద్రాల పురోగతి గురించి చర్చించి, పునరావాస కేంద్రాలకు అవసరమైన స్థలాన్ని సేకరించి లబ్ధిదారులకు కేటాయించాల్సిందిగా సూచించారు. గణపసముద్రం రిజర్వాయర్ కోసం భూసేకరణకు సంబంధించి అవార్డులు పాస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర ప్రాజెక్టులు వంటి తెల్లారాళ్ళ పల్లి, బొల్లారం, శాపూర్, మామిడిమాడా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను కూడా త్వరగా పూర్తి చేయాలని అన్నారు.వనపర్తి పట్టణ బాహ్య వలయ రోడ్డుకు అవసరమైన భూసేకరణపై కూడా సమీక్ష నిర్వహించి, పి.ఎన్. పాస్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్ ఎస్.ఈ. కేశవరావు, ఈ.ఈ. మధుసూదన్, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో స్పెయిన్ సహకారం కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**వారధి న్యూస్, నాగర్‌కర్నూల్:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి స్పెయిన్ నుండి సహకారం అందించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శుక్రవారం డా.బీ.ఆర్. అంబేడ్కర్ సచివాలయంలో స్పెయిన్ రాయబారి హువాన్ అంతోనియో మార్సో పుజోల్‌ను మంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరు ప్రాంతాల పర్యాటక రంగాల అభివృద్ధిపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టినట్లు మంత్రి జూపల్లి పుజోల్‌కు వివరించారు.తెలంగాణ పర్యాటక రంగానికి గ్లోబల్ స్థాయిలో ప్రాధాన్యత పెంచేందుకు, స్పెయిన్ వంటి దేశాల సహకారం ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మించబోయే ఫోర్త్ సిటీతో విదేశీ పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.స్పెయిన్ రాయబారి హువాన్ అంతోనియో మార్సో పుజోల్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం, జీవ వైవిధ్యం వంటి అంశాలు పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి స్పెయిన్ తమ వంతు సహకారాన్ని అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.




## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరసనకు సిఐటియు మద్దతు

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కమిటీ ప్లాకార్డులతో నిరసన చేపట్టింది. శుక్రవారం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ ఉద్యోగులు సెప్టెంబర్ 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారని, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్‌ను ఆరోగ్యమిత్రులకు కల్పించాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనంగా రూ. 22,750 ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ మిత్రులకు జీతభత్యాలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలని, కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు. రాబోయే పిఆర్సిలో కనీస వేతనం రూ. 35,000 తో పాటు టీఏ, డీఏ సౌకర్యాలు కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 16 సంవత్సరాలుగా పీహెచ్సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ మిత్రులను తిరిగి పీహెచ్సీలలో నియమించాలనీ, ఆరోగ్యశ్రీ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని పుట్టా ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆరోగ్యమిత్రులు ఆవుల ధర్మ, కృష్ణ, రమాదేవి, అంజనమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.








# మున్సిపల్ కార్మికుల డిమాండ్ల కోసం ధర్నా

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లకు రాష్ట్రవ్యాప్త 12 డిమాండ్లు, అలాగే వనపర్తి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక వినతిపత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా ఆంజనేయులు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలని కోరారు.ఇతర డిమాండ్లలో వనపర్తి ఈఎస్ఐ దవాఖానాను ప్రారంభించడం, వాహనాలకు ఇన్సూరెన్స్ కల్పించడం, 60 ఏళ్లు దాటిన కార్మికుల పిల్లల పేర్లను నమోదు చేయడం, ప్రమాదాలకు మున్సిపాలిటీ నుండి పూర్తి సహాయం అందించడం, కార్మికులందరికీ ఇండ్లు, ఐదు లక్షల రూపాయల నిర్మాణ సహాయం అందించడం ఉన్నాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. మహేష్ మాట్లాడుతూ, వాహనాలకు ఇన్సూరెన్స్, అలాగే ఇతర సహాయాలు చెల్లించే చర్యలు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రయ్య, సానిటరీ వర్కర్స్ గౌరవాధ్యక్షుడు గడ్డం కురుమయ్య, సానిటరీ అధ్యక్షుడు లాల్, మరియు అనేక మంది కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌పై మున్నూరు రవీందర్ ఆరోపణలు



**వారధి న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో వైయస్ జగన్ హయాంలో హిందూ ధార్మిక సాంప్రదాయాల పతనం జరిగిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణలు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, వైయస్ జగన్ హిందూ ఆగమశాస్త్రాన్ని అవమానపరిచారని, తిరుమల పుణ్యక్షేత్రంలో ప్రసాదంలో కల్తీ జరిగిందని, లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు కనిపించాయని అన్నారు.అంతేగాక, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వంలో మాడవీధులపై చెప్పులతో నడక అనుమతించారని, ఇది తిరుమల పుణ్యభూమిని అపవిత్రం చేయడానికి దారితీసిందని ఆరోపించారు. రవీందర్ ప్రకారం, వైయస్ జగన్ తిరుమల తిరుపతి ప్రాంతాన్ని క్రైస్తవ ప్రార్థనా మందిరంగా మార్చడానికి కుట్ర చేశారని ఆయన చెప్పారు. అయితే, వీటన్నింటిపై సీబీఐ విచారణ జరిపించాలని రవీందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రజా పాలన సేవ కేంద్రాలను ప్రతి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష**

**వారధి న్యూస్, వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన సేవ కేంద్రాలను ప్రతి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ కమిషనర్లు, ఏం పీ డి ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ ప్రజలు ఎవ్వరినీ తిరిగి పంపకుండా, గ్యాస్ సిలిండర్ కనెక్షన్ కోసం అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.కలెక్టర్ సూచనల ప్రకారం, అంగన్‌వాడీ సెంటర్ల భవనాలకు పెయింటింగ్, త్రాగు నీరు, టై లెట్స్ పూర్తయ్యేలా చూడాలని, అలాగే నర్సరీలలో నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు.మిషన్ బగీరత ద్వారా ప్రతి సెంటర్‌కు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టులపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, మిషన్ బగీరత ఇ ఇ చల్మా రెడ్డి, శిశుసంక్షేమ శాఖా అధికారి కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.






## నూతనకల్ నుండి సంగెం వరకు రోడ్డు పునర్నిర్మాణం డిమాండ్

**వారధి న్యూస్,నూతనకల్:** నూతనకల్ మండల కేంద్రం నుండి తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం వరకు గుంతల మయమైన రోడ్డు వెంటనే పునర్నిర్మాణం చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం, 10 కిలోమీటర్ల మేర పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రాష్ట్ర ప్రభుత్వంలో గాదరి కిషోర్ కుమార్ ఇచ్చిన హామీ ప్రకారం, 348 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినప్పటికీ, వాస్తవానికి నిర్మాణం జరగకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గుంటలను పూడిపించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం కమిటీ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం, ప్రజా నాట్య మండలి సభ్యులు, మరియు అనేక ఇతర నాయకులు పాల్గొన్నారు.



## కల్తీ పాల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **సిద్దిపేట వినియోగదారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ**

**వారధి న్యూస్, సిద్దిపేట:** సిద్దిపేట వినియోగదారుల సంఘం సభ్యులు, పట్టణానికి వివిధ గ్రామాల నుండి తీసుకువచ్చే పాలు అధికారులు లేకుండా కల్తీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ మాట్లాడుతూ, గంగాపురం అనే వ్యక్తి పాలను కల్తీ చేస్తున్నాడని ఆరోపించారు.అతని దగ్గర నుండి తీసుకొచ్చిన పాలు పెరుగుతో పాటు దారాలుగా మారుతున్నాయని, దీనివల్ల కడుపులో నొప్పి వచ్చిందని తెలిపారు. ఈ విషయంపై సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌కు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐతా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల నారాయణ, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి

**మాజీ మంత్రి తలసానిక వినతి**
**ప్రైవేటు స్కూల్ లకు టాక్స్ మినహాయించాలి**



**వారధి న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ ప్రతినిధులు వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి కూడా వారి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా పరిధిలో సుమారు 1500 వరకు ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో 2.60 లక్షల మంది 6 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. నగరంలోని విదార్థుల సంఖ్యకు అనుగుణంగా గవర్నమెంట్ స్కూల్స్ లేవని, తాము స్కూల్స్ ను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని, అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. కానీ తమను కమర్షియల్ ట్యాక్స్ పరిధిలో చేర్చి ట్యాక్స్ లు చెల్లించాలంటూ నోటీసులు పంపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్కూల్స్ లోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్పోర్ట్స్ ఫీజ్ క్రింద ఒక్కో విద్యార్థికి 6 రూపాయలు చొప్పున హైదరాబాద్ జిల్లా స్కూల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ కు సుమారు 2.60 లక్షల మంది విద్యార్థులకు 15.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నట్లు వివరించారు. కానీ తమ స్కూల్స్ కు ఇప్పటి వరకు ఫెడరేషన్ లో సభ్యత్వం కల్పించలేదని, ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళితే స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ నుండి తమకు అనుమతులు రావాలని సమాధానం చెబుతున్నారని వివరించారు. స్కూల్స్ నిర్వహణ, పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై ఆదేశాలు, సూచనలు చేసే డిస్ట్రిక్ట్ కామన్ బోర్డ్ లో మాత్రం ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్స్ కు సభ్యత్వం కల్పించిన విషయాన్ని ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా స్కూల్స్ రెన్యువల్, ఇతర విషయాలలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. స్పందించిన ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో టి.ఆర్. ఎస్. ఎం.ఏ అద్యక్షులు ఉమా మహేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ సయీద్ అహ్మద్, ఉపాధ్యక్షుడ్లు పవన్ పాథక్, సుధాకర్, ప్రశాంత్, శ్రీకాంత్ రాజు తదితరులు ఉన్నారు.



## మండల స్థాయి పోటీలను ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** జడ్చర్ల నియోజకవర్గంలోని తిరుమలాపూర్ గ్రామంలో 68వ SGF మండల స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా, ఆయన విద్యార్థులకు కేవలం చదువు కాకుండా క్రీడలు మరియు ఇతర రంగాల్లో కూడా రాణించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో అనిరుధ్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడలు మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకమని, పోటీలు విజయం కోసం కాకుండా శ్రేష్ఠతను సాధించడానికి ఉపయోగపడాలని అన్నారు.




## చదువుతోపాటు క్రీడలలో ముందంజ

- **గురుదేవ్ విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడలకు ఎంపిక**

**వారధి న్యూస్, చర్ల:** చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్" మండల స్థాయి ఆటల పోటీలలో గురుదేవ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలలో వారు వివిధ క్రీడలలో విజయాలు సాధించి, జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.వాలీబాల్ సీనియర్ బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థినులైన యు ప్రతిభ, ఆర్ దుర్గాశరణ్య ఎంపికయ్యారు. ఖోఖో జూనియర్స్ బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని ఎమ్ నిత్య నందిత, 8వ తరగతి విద్యార్థిని పి. దర్శిని క్రీడలకు ఎంపికయ్యారు. డిస్క్ త్రోలో 7వ తరగతి విద్యార్థిని సి హెచ్ గీతాలాస్య, 100 మీటర్ల పరుగు పందెంలో 7వ తరగతి విద్యార్థిని సి హెచ్. అన్విత, షార్ట్ పుట్ లో 7వ తరగతి విద్యార్థిని ఎమ్. నిరుపమ మరియు తేజస్విని కూడా జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.ఈ క్రీడలలో ప్రదర్శించిన ప్రతిభకు సంబంధించిన విద్యార్థులను పీఈటీలు ఐ రాజ్ కుమార్, కే లావణ్య, ఎస్ స్వాతి, పాఠశాల ప్రధానాచార్యులు హెచ్ జి వి ప్రసాద్, అకాడమి కోఆర్డినేటర్ ఎం వి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.విద్యార్థులు నిరంతర కృషితో ఈ విజయాలను సాధించడం గర్వించదగ్గ విషయం.



## ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ సిగ్నల్స్ సూచనలు పాటించాలి

- **రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వాహనాల పై 2,97,000 కేసులు నమోదు**
- **ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎ సి పి శంకర్ రాజు అన్నారు. సికింద్రాబాద్లోని ఐసిఐసిఐసి ఐ ప్రేడిషనయల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశం పై పవర్ పాయింట్ ప్రాజెక్ట్ ద్వారా యువతిలకు, యువకులకు అవగాహన కలిగించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల వాహనాలపై 2024లో ఇప్పటివరకు 2,97,000 కేసులు నమోదయ్యాయిన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ సిగ్నల్ పాటిస్తూ, హెల్మెట్ ధరించి , సేఫ్ డ్రైవింగ్ చేయాలని సూచించారు.



## ట్యాంక్ బండ్ నుంచి ఖైరతాబాద్ గణేష్ ని ఐరన్ వెలికితీత

- **బడా గణేష్ 18 టన్నుల ఐరన్ తరలింపు**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాదులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. ఏడాది ఖైరతాబాద్ బడా గణేష్ భారీ విగ్రహం పూర్తిగా ట్యాంక్ బండ్ నీటి లో మునిగిపోవడంతో సంపూర్ణ నిమజ్జనం భక్తులకు సంతృప్తి ఇచ్చింది. ట్యాంక్ బండ్ లో ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహానికి ఉన్న ఐరన్ తొలగింపు పనులను అధికారులు ఉమ్మరం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ మార్గం లోని క్రైన్ నెంబర్ 4 వద్ద బడా గణేష్ కోసం వాడిన 18 టన్నుల ఇనుమును బయటికి తీశారు. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్ బండ్ లో పడిన వ్యర్థ పదార్థాలను ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు తరలిస్తున్నామని అధికారులు తెలిపారు.



## సంగారెడ్డి పోషణ్ అభియాన్‌లో అవగాహన కార్యక్రమం

- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**వారధి న్యూస్:** గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, "పోషణ అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల పోషణ మరియు పరిశుభ్రతపై వివరించాలి" అని ఆదేశించారు. 1504 అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ, ఆశ, వైద్య సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మురుపాలు తాగించాలనే అవగాహన కల్పించాలి అని కూడా చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా. గాయత్రీ దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.



## నందిగామలో ఉచిత వాటర్ ఫిల్టర్

- **షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్**

**వారధి న్యూస్, నందిగామ:** నందిగామ మండలం బండో నిగూడ గ్రామంలో పశుల బుచ్చయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ఫిల్టర్‌ను షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, "సొంత ఖర్చుతో గ్రామస్థులకు ఉచిత ఫిల్టర్ వాటర్ అందించాలనే ఆలోచన గొప్పది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, తాసిల్దార్ రాజేశ్వర్, మండల్ పార్టీ ప్రెసిడెంట్ జంగా నర్సింహా, తాజా మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, సీనియర్ నాయకులు కావలి క్రిష్ణ, చిందం నర్సింహా, గబ్బు చౌహాన్, రవీందర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, మంకాల శ్రీశైలం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, యాదయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఈ ప్రయత్నం గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## కృష్ణదేవరాయ నగర్ వార్డులో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**వారధి న్యూస్ ,వనపర్తి టౌన్ :** కృష్ణదేవరాయ నగర్ 32వ వార్డు మహిళా డిగ్రీ కాలేజ్ మెయిన్ రోడ్ లైన్లో శుక్రవారం నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమం లో ఇంటి ముందు ఉన్న హౌస్‌లు మరియు ఇంటి పై ఉన్న కుండలు నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమం ద్వారా సురక్షితమైన పర్యావరణం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, సిస్టర్ చంద్రమ్మ, ఆశ కార్యకర్తలు మాధవి, శ్యామల, ఆర్పి లక్ష్మి, వార్డు పెద్దలు ఏషా మోని, రాములు, యాదవ్, రంగస్వామి నాయుడు, నాగరాజు మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఆదేశాలు

- **ప్రాపర్టీ టాక్స్ సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ జిహెచ్ఎంసి నార్త్ జోన్ పరిధిలో ప్రాపర్టీ టాక్సీలు ప్రజలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికుమార్ డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. శుక్రవారం అయన జోనల్ ఆఫీస్ లో సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్ పరిధిలో తొమ్మిది సర్కిల్లో డిప్యూటీ కమిషనర్ తో సమావేశం అయ్యారు . ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ రవికుమార్ డిప్యూటీ కమిషనర్లకు ఆదేశించారు.



## భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించింది

- **స్వయంగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారు**
- **మహంకాళి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగా పాణి**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మహంకాళి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి. డివిజన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యువత,యువతి ల తో పాటు అందరూ స్వచ్ఛందంగా వచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతి పెద్ద పార్టీ గా అందరి మద్దతు వల్ల అవతరించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశ చరిత్రలో నరేంద్ర మోడీ పాలన 100 కోట్ల జనాభా మెచ్చుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల శ్రేయస్సు కొరకు ప్రతి నిత్యం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ లో మేము ఉన్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధ్యక్షుడు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓయూలో దాడులను ఖండిస్తున్నాం

- **అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాదులో నిమజ్జనం రోజు ఓయూ లో ఫ్లెక్సీల విషయంలో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘర్షణలో గాయపడిన తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ ర రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఓయూ ఆర్ట్ కళాశాల వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ బహుజన కులాల మీద జరుగుతున్న దాడులను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.



## జనగామలో ఘనంగా మీలాద్‌ఉన్‌నబె పండుగ

**వారధి న్యూస్, జనగామ:** జనగామ జిల్లా కేంద్రంలో మీలాద్‌ఉన్‌నబె పండుగను మీలాద్ సోషల్ వెల్ఫర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు రంగు రంగుల దుస్తులు ధరించి, ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈద్ ఏమీలాద్‌ఉన్‌నబె పండుగ సందర్భంగా సౌభ్రాతృత్వ సందేశం ప్రచారం చేస్తూ, ఊరేగింపు నిర్వహించారు.అలాగే ప్రధాన చౌరస్తాలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి, సుమారు 600 మంది భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎండీ అన్వర్, ఎండీ ఇగ్బాల్ బాబా, మొయిబ్, యాకుబ్, రౌఫ్, రబ్బానే తదితరులు పాల్గొన్నారు.







## ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్**ప్రా:థమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల డాక్టర్లు , సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.
శుక్రవారం ఆమె వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, సబ్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిహెచ్ సిలు ,సబ్ సెంటర్లలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు . అన్ని ప్రభుత్వ వైద్యశాలలు,వాటి ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతేకాక ఫీవర్ సర్వే ను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీన గ్రామ హెల్త్ ,శానిటేషన్, న్యూట్రిషన్ దినోత్సవం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. పిహెచ్ సిలు, సబ్ సెంటర్ల లో సిబ్బంది ,మెడికల్ సామాగ్రి కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ తదితరులు ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



## జిల్లా ఆసుపత్రిలో కుక్కల స్వైర విహారం.

- **ఆందోళనలో సిబ్బంది రోగులు**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గల ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కలు గుంపులు గుంపులుగా వార్డుల్లో తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. ఇటీవల కుక్క కాటు వల్ల ప్రజలు గ్రామాల్లో బెంబేలెత్తిపోతుంటే ఏకంగా రోగులు చికిత్స పొందే ప్రధాన ఆసుపత్రిలోకి గుంపులు గుంపులుగా కుక్కలు వార్డుల్లో తిరుగుతూ వైద్య సిబ్బందిని రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ విషయం గురించి స్థానిక మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆసుపత్రి సిబ్బంది, రోగులు వారి బంధువులు ఆందోళన చెందుతున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఆసుపత్రి పరిసరాల్లో తిరుగుతున్న ఆసుపత్రి ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్క కాటు జరిగితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయి అని అధికారులకు తెలిసిన కుక్కల గురించి వాటి నియంత్రణ గురించి పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నియంత్రణ కోసం తక్షణ చర్యలు చేపట్టి ఆసుపత్రి పరిసరాల్లో కుక్కలను రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుక్కలు రోగులపై దాడి చేసి గాయపరచక ముందే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి రోగులకు ఆసుపత్రి సిబ్బందికి రక్షణ కల్పించాలని నాగర్ కర్నూల్ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

## పాఠశాలలో విద్యార్థికి తీవ్ర గాయం... తల్లిదండ్రులకు అందించని సమాచారం

- **నిర్లక్ష్యంగా వ్యవహ రించిన ఉపాధ్యాయులు**
- **వెలి జర్ల ప్రాథమిక పాఠశాలలో సంఘటన**




**వారధి న్యూస్, షాద్ నగర్:** ప్రవేట్ పార్ట్ పై తీవ్ర గాయం కాగా తల్లిదండ్రులకు సమాచారం అందించకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.... ఫరక్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి అభ్యసిస్తున్న ఐయస్ తపా పాఠశాలలో ఆడుకుంటున్న మధ్యాహ్న సమయంలో ప్రవేట్ పార్ట్ పై తీవ్రగాయం అయ్యింది. దీంతో విద్యార్థి ఉపాధ్యాయులకు తీవ్రగాయం అయిందని సమాచారం అందించాడు. తల్లిదండ్రులకు సమాచారం అందించకుండా 4 గంటలు కాలయాపన చెసి స్కూల్ పూర్తయ్యే వరకు ఎలాంటి ట్రీట్మెంట్ అందించకుండా పాఠశాలలోనే ఉంచుకున్నారు. అనంతరం స్కూల్ పూర్తయిన తర్వాత విద్యార్థి ఐయస్ ఏడ్చుకుంటూ ఇంటికి వచ్చి జరిగిన సంఘటన తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి ట్రీట్మెంట్ అందించారు. 4 కుట్లు పడ్డాయని... తీవ్రంగా గాయమైన తమకు సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆగ్రహం చేశారు. విద్యాబుద్ధులు నేర్పి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని కోటి ఆశలతో ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే తీవ్ర గాయాలతో ఇంటికి పంపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడ కూలి పని చేసుకోని జీవనం కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేస్తే నేడు మాకు ఈ గోస మిగిలిందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



## జనగామ నియోజకవర్గంలో పల్ల రాజేశ్వర్రెడ్డి పరామర్శ

**వారధి న్యూస్, జనగామ:**జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్రెడ్డి ఇటీవలే మృతి చెందిన బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు మరియు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన జనగామ పట్టణం, బచ్చన్నపేట మండలం, చేర్యాల పట్టణం, మద్దూర్ మరియు దుల్మిట్ట మండలాల్లోని బాధిత కుటుంబాలను కలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు.పల్ల రాజేశ్వర్రెడ్డి, పార్టీలో కీలకమైన వ్యక్తులు మరియు కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబాలకు పార్టీ తరఫున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.




## నంది వడ్డెమాను రైతు వేదికలో రైతులకు శిక్షణ

**వారధి న్యూస్, బిజినపల్లి:** నంది వడ్డెమాను రైతు వేదికలో, హైదరాబాదులోని నీరు మరియు భూమి యజమాన్యం శిక్షణ మరియు పరిశోధన సంస్థ/ వాలంతరి ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. డీజీయం శ్రీ సుబ్బారావు సేద్యం బిందు మరియు స్ప్రింక్లర్ సేద్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఇక యాసంగి పంట ప్రణాళికలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంట సాగు గురించి ప్రాధాన్యత వివరించిన కెవికె కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, వర్షాధారిత ప్రాంతాల్లో నేలలు మరియు నీటి సంరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, బీజామృతం, జీవామృతం, మల్చింగ్, పంచకావ్యం, ఎగ్ సెల్ ఎరువు వంటి పద్ధతులపై వ్యవసాయ అధికారి అన్నపూర్ణ వాలంతరి రైతులకు సమగ్ర అవగాహన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వాసు, పూర్ణచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి వడ్డేమాన్, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతా హీ సేవా 2024లో ప్రజలంతా భాగస్వాములు కావాలి

- **బండ్లగూడ జాగీరు మున్సిపల్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**వారధి న్యూస్, గండిపేట్:** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర, స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన 'స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా' అనే తీమ్‌తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్లమ్ జేఎన్ఎన్ఆర్‌యూ ప్రాంతంలోని ప్రజలకు చెత్త వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. 19వ డివిజన్‌లోని మైకెల్ కాలనీలో పార్క్ క్లీనింగ్ పనులు నిర్వహించగా, కమీషనర్ శరత్‌చంద్ర ముఖ్య అతిథిగా హాజరై, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలన్న విషయంపై వివరణ ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని, చెత్తను వేరు చేసి ఆటో చెత్త సేకరణ కార్మికులకు అందించాలని సూచించారు. చికెన్, మటన్, చేపల వ్యాపారులతో సమావేశమై, వ్యర్థాలను సక్రమంగా భద్రపరచి, చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎన్విరాల్‌మెంటల్ ఇంజనీర్ శ్రావణ్, బిల్ కలెక్టర్ నయీమ్, శానిటరీ సిబ్బంది మల్లేష్, సుభాష్, యాదగిరి, నరేందర్, జగన్, శ్రీధర్, శ్రీనివాస్, రాము, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మానసిక వైద్యానికి పంపించాలి

- **సిపిఎం నేత ఆముదల మల్లారెడ్డి**




**వారధి న్యూస్, కొమురవెల్లి:**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదల మల్లారెడ్డి, శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మానసిక స్థితి సరిగ్గా లేదని, అతన్ని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రికి పంపించాలని అన్నారు.కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, అధికార కార్యక్రమాలలో పాల్గొనడం, సొంత పార్టీ కార్యకర్తలు అతనిని వ్యతిరేకించడంపై ఆముదల మల్లారెడ్డి మండిపడ్డారు. జనగామ జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన కొన్ని కార్యక్రమాలలో, అలాగే కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉత్సవ కమిటీ సమావేశంలో, చేర్యాల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కొమ్మూరి పాల్గొనడం తప్పు అని ఆయన పేర్కొన్నారు.మల్లారెడ్డి మాట్లాడుతూ, కొమ్మూరి కుటుంబ సభ్యులు కూడా అతని మానసిక స్థితిపై పట్టించుకోవడం లేదని అన్నారు. ఇంకా, చేర్యాలలో కొమ్మూరి కట్టిన ఇల్లు ప్రమాదకర స్థితిలో ఉందని, దాన్ని బుల్డోజర్ ద్వారా కూలగొట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే, సిపిఎం పార్టీ తీవ్ర ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బుద్ధపడక కృష్ణారెడ్డి, అత్తిని శారదా, దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు




**వారధి న్యూస్, గుండాల :**మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్య బోధించడానికి తెలుగు, ఇంగ్లీష్, కామర్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ గోరంట్ల రాము తెలిపారు. తెలుగు బోధించడానికి బీఈడీ మరియు టెట్ అర్హతలు, ఇంగ్లీష్ బోధించడానికి బీ ఈడీ మరియు టెట్, కామర్స్ బోధించడానికి ఎంకం బీడీ అర్హత ఉండాలి. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 23 వరకు గడువు ఉంది. పాఠశాలలో 9, 10 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్య బోధించాలని ఆయన సూచించారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# బుట్టబొమ్మ గ్లామర్ హొయలు



తెలుగు ప్రేక్షకులకు ఒక లైలా కోసం, ముకుంద సినిమాలతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. మొదటి రెండు సినిమాలూ బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టలేదు. పైగా ఆ రెండు సినిమాల్లోనూ పూజా హెగ్డే నటనకు, అందానికి, గ్లామర్ కి పెద్దగా మార్కులు పడలేదు. దాంతో ఆ రెండు సినిమాలు టాలీవుడ్ లో ఆమెకు గుర్తింపును తెచ్చి పెట్టలేదు. ఆ రెండు సినిమాల తర్వాత దాదాపు రెండేళ్లు బాలీవుడ్ కి వెళ్లి పోయిన పూజా హెగ్డే రీ ఎంట్రీ లో అల్లు అర్జున్ కి జోడీగా 'డీజే' సినిమాలో నటించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఒక్కసారిగా పూజా అందానికి అభిమానులు పెరిగి పోయారు. డీజే సినిమాలో పూజా హెగ్డే చేసిన స్కిన్ షో ఒక్కసారిగా ఆమెను వార్తల్లో నిలపడం జరిగింది. అందాల ముద్దుగుమ్మ అంటూ అభిమానులు పిలుచుకుంటూ బుట్టబొమ్మ అంటూ అందరితో అనిపించుకున్న పూజా హెగ్డే ఈ మధ్య కాలంలో సినిమాల పరంగా కాస్త స్లో అయింది. తిరిగి ఇండస్ట్రీలో బిజీ అవ్వడం కోసం ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈమె సోషల్ మీడియాలో ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ గా జరుగుతూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ అందాల ఫోటో షూట్స్ ఆకట్టుకుంటున్నాయి. అందమైన పూజా హెగ్డే అందంను మరింత పెంచే విధంగా ఈ ఔట్ ఫిట్ ఉందనే కామెంట్స్ కొందరు చేస్తూ ఉంటే, ఇంతటి అందగత్తెకు ఎందుకు ఆఫర్లు తగ్గాయి, సినిమాల్లో ఎందుకు ఇంత త్వరగా ఫేడ్ ఔట్ అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న పూజా హెగ్డే మళ్లీ ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చి బిజీ అవ్వాలని కోరుకుంటున్నట్లుగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ ప్రస్తుతం పూజా హెగ్డే చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. వచ్చే ఏడాదిలో ఒక హిందీ సినిమా, ఒక తమిళ సినిమాతో ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అవి ఎంత వరకు వర్కౌట్ అవుతాయి అనేది క్లారిటీ లేదు. ముందు ముందు సినిమాల్లో పూజా హెగ్డే అందంతో పాటు అభినయంతో అలరించేందుకు గాను ప్రయత్నాలు చేస్తోంది. ఇతర హీరోయిన్స్ మాదిరిగా పూజా హెగ్డే సైతం లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసేందుకు ఆసక్తిని కనబర్చుతోంది. మరి ఆ ఆఫర్లు అయినా ఈ అమ్మడికి దక్కేనా అనేది చూడాలి.



## సెప్టెంబర్ 23 నుంచి 'హరి హర వీర మల్లు'

సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయ రంగ ప్రవేశం చేసి, అక్కడా గొప్ప నాయకుడిగా పేరు పొందారు. ప్రజాసేవకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పవన్ కళ్యాణ్, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడానికి తగిన సమయం కేటాయించలేకపోయారు. సమాజ సేవ పట్ల పవన్ కళ్యాణ్ నిబద్ధతను అర్థం చేసుకున్న చిత్ర నిర్మాతలు, ఆయన భాగంకాని ఇతర సన్నివేశాల చిత్రీకరణ మరియు చిత్రానికి సంబంధించిన ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, గతంలో తాను అంగీకరించిన చిత్రాలను పూర్తి చేయాల్సిన బాధ్యతపై కూడా తనపై ఉందని, వీలు చూసుకొని షూటింగ్ కోసం తగు సమయం కేటాయిస్తానని మాట ఇచ్చారు. తన మాటకు కట్టుబడి ఉన్న పవన్ కళ్యాణ్, హరి హర వీర మల్లు మొదటి భాగం యొక్క మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడానికి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయనతో కలిసి చేయడానికి నటీనటులు, సాంకేతిక సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. వెండితెరపై ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో, నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి విజయవాడలో 'హరి హర వీర మల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరించబోతున్నామని నిర్మాతలు తెలిపారు. 'బ్రేవ్‌హార్ట్', 'గ్లాడియేటర్', 'బోర్న్ ఐడెంటిటీ', 'ది లాస్ట్ సమురాయ్', 'రెసిడెంట్ ఈవిల్: రిట్రిబ్యూషన్' వంటి పలు క్లాసిక్ చిత్రాలకు నిక్ పావెల్ పనిచేశారు. 1986లో సినీ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆయన, సెకండ్ యూనిట్ డైరెక్టర్‌గా, స్టంట్ కో-ఆర్డినేటర్‌గా, ఫైట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తూ తనదైన ముద్ర వేశారు. ప్రతిష్టాత్మక టారస్ వరల్డ్ స్టంట్ అవార్డులకు ఏకంగా 12 సార్లు నామినేట్ అయిన నిక్ పావెల్, ఐదు అవార్డులను గెలుచుకున్నారు. నిక్ పావెల్ తన అసాధారణ నైపుణ్యంతో 'హరి హర వీర మల్లు' యుద్ధ సన్నివేశాలను అద్భుతంగా తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## 31 సిటీల్లో ANR 100 ఫిల్మ్ ఫెస్టివల్ సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది

నటసామ్రాట్, పద్మవిభూషణ్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారి శత జయంతి సందర్భంగా, ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ NFDCనేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియాతో కలిసి 'ANR 100 - కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' ఫిల్మ్ ఫెస్టివల్‌ని నిర్వహిస్తోంది. అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ANR ఐకానిక్ ఫిలిం 'దేవదాసు' స్క్రీనింగ్ తో ఈ ఫెస్టివల్ గ్రాండ్ గా ప్రారంభమైంది. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో 'దేవదాసు' (1953), 'మిస్సమ్మ' (1955) 'మాయాబజార్' (1957), 'భార్య భర్తలు' (1961), 'గుండమ్మ కథ' (1962), 'డాక్టర్ చక్రవర్తి' (1964), 'సుడి గుండాలు' (1968), 'ప్రేమ్ నగర్' (1971), 'ప్రేమాభిషేకం' (1981) 'మనం' (2014) సహా ANR ల్యాండ్‌మార్క్ మూవీస్ దేశవ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా ఈ 10 మాస్టర్ పీస్ మూవీ ప్రింట్‌లను 4Kలో పునరుద్ధరించడానికి చొరవ తీసుకున్నాయి. అద్భుతమైన క్యాలిటీలో ఈ క్లాసిక్స్ ని ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాన్నగారు నవ్వుతూ మాకు జీవితాన్ని నేర్పించారు. అందుకే ఆయన పేరు తలచుకుంటే నవ్వుతూనే వుంటాం. శివేంద్ర గారికి థాంక్. దేవదాస్ తో పాటు మరికొన్ని సినిమాలు చూడబోతున్నారు. వాళ్ళు చేసిన బ్లాక్ అండ్ వైట్ ప్రింట్స్ అద్భుతంగా వున్నాయి. ఆడియన్స్ కి వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్ వుంటుంది. 31 సిటీల్లో ఈ ఫెస్టివల్ చేస్తున్నారు. నార్త్ లో ఫాంటాస్టిక్ రెస్పాన్స్ వస్తుందని శివేంద్ర చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నాన్న గారి పేరు మీద ఒక చాప్టర్ చేస్తున్నారు. ఈ విషయంలో చాలా హ్యాపీగా వుంది. పోస్ట్ మాస్టర్ జనరల్ బీఎస్ రెడ్డి గారికి థాంక్ యూ. ఈ శత జయంతి రోజున నాన్న గారి స్టాంప్ రిలీజ్ చేయడం చాలా అనందంగా వుంది. ఈ వేడుకకు వచ్చిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ సో మచ్. శత జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో ని నాన్న గారి సీనియర్ అభిమానులు రక్తదానం, అన్నదానం లాంటి మంచి కార్యక్రమలు చేశారు. వారందరికీ థాంక్ యు వెరీ మచ్. మీ ప్రేమ అభిమానం మర్చిపోలేనేది. ప్రతి రెండేళ్ళకు ఏఎన్ఆర్ అవార్డ్ ఇస్తున్నాం. ఈ ఏడాది ఏఎన్ఆర్ అవార్డ్ చిరంజీవి గారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయం చెప్పగానే చిరంజీవి గారు చాలా ఎమోషనల్ హాగ్ చేసుకొని ఏఎన్ఆర్ గారి శత జయంతి ఏడాదిలో ఇవ్వడం చాలా ఆనందంగా వుందని చెప్పారు. దీనికి కంటే పెద్ద అవార్డ్ లేదని అన్నారు. అమితాబ్ బచ్చన్ గారు ఆవార్డ్ ప్రధానం చేస్తారు. అక్టోబర్ 28 ఈ ఫంక్షన్ చేస్తున్నాం. అందరికీ ధన్యవాదాలు' తెలిపారు.